**_RELEASED FROM_**
**_CPI(M) state office_**
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# 10 వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : జనవరి 23, 2017,
విజయవాడ.

## తక్షణమే వంశధార నిర్వాసితుల పునరావాసం పూర్తిచేయాలి

శ్రీకాకుళం జిల్లా వంశధార నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేయాలని వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. గత 2 1/2 ఏళ్ళుగా చంద్రబాబు ప్రభుత్వం మోసానికి వంశధార నిర్వాసితులు తగిన రీతిలో నిర్వాసితులు ప్రతిఘటించిన తీరును అభినందిస్తున్నాం. తక్షణమే పునరావాసం, ప్యాకేజీ విడుదల చేసి నిర్వాసితులందరికీ ఇళ్ళ స్థలాలిచ్చి అన్ని మౌళిక సదుపాయాలతో పునరావాస కాలనీ నిర్మించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

2014 ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఎకరాకు 5లక్షలు రూపాయలు మరలా చెల్లిస్తానని, పునరావాసం పూర్తిచేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ మరచిపోయారు. నిర్వాసితులు తమ పునరావాసం పూర్తయ్యాకే పనులు చేయాలని 2015 జూలై నుండి పలు దఫాలు ఆందోళనలు చేశారు. పునరావాసం కోసమని 2016 జూలై 4న రూ.421 కోట్లకు చంద్రబాబు ప్రభుత్వం జివో ఇచ్చింది. అప్పటి నుండీ ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయకుండా నెలనెలా ప్యాకేజీలు ఇచ్చేస్తామంటూ ప్రభుత్వం నిర్వాసితులను మోసం చేసింది. 21.1.2017న జిల్లా ఎస్పీ నిర్వాసిత గ్రామాల పెద్దలను పిలిచి ప్రభుత్వం జిఓ ఇచ్చింది తప్పా డబ్బు విడుదల చేయలేదు కనుక ప్రాజెక్టు పనులుచేసుకునే అవకాశం ఇవ్వండి తర్వాత ప్రభుత్వం మీ పునరావాస పనులు చేస్తుందని చెప్పడంతో చంద్రబాబు, ఆయన తరుపున మంత్రి అచ్చెన్నాయుడు తమను మోసం చేస్తున్నారని నిర్వాసితులకు నిర్ధారణ అయింది. పైగా మంత్రి అచ్చెన్నాయుడు పనులుకు అడ్డుగా వచ్చే వారిపై కేసులు పెట్టి, జైలుకు పంపించైనా పనులు కొనసాగించాలని ఆదేశించడంతో నిర్వాసితులు కోపోద్రుక్తులై ప్రాజెక్టు పనులు ఆపడంతో పాటు కాంట్రాక్టర్‌ను కూడా నిలదీశారు. సమాధానం చెప్పలేక కాంట్రాక్టర్ పారిపోయాడు. ఇకనైనా చంద్రబాబు ప్రజల్ని ఎల్లకాలం మోసం చేయలేనని అర్థం చేసుకోవడం మంచిది. తను చేసిన నేరాన్ని అధికారుల మీదకి నెట్టేయడం దుర్మార్గం. తక్షణమే పునరావాసం ప్యాకేజీ విడుదల చేసి నిర్వాసితులందరికీ ఇళ్ళ స్థలాలిచ్చి అన్ని మౌళిక సదుపాయాలతో పునరావాస కాలనీ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ(యం) | **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |